# రాయని పద్యం

వై. ముకుంద రామారావు

దూరమవుతున్న కొద్దీ
ఇల్లు గుర్తు కొస్తున్నట్టు
రాయని పద్యమేదో-

పోయినసారిదే కడసారిదైనట్టు
రాయలేక పోతున్నదేదో-

నా రెండవకూతురంటుంది
నేను మాత్రం
మీకు పద్యం కాలేకపోయానని
పుట్టినప్పుడు లేకున్న
సంతోషంగాని
లేదా బాధ గాని
పెళ్ళీడప్పుడు ఆందోళన గాని
లేదా పెళ్ళయినాక ఆదుర్దా గాని
ఏదీ కూడా-

అవును తల్లీ-
వేధించి వేధించి
రూపు దిద్దుకున్న వాటికంటే
ఎంత బాధించినా
బయటకు రాలేకపోయిన
మంచి పద్యాలెన్నో ?
నువ్వు కాదనుకొన్నా సరే-

నన్ను నేనుగా తెలుసుకునే
నీమీద పద్యం కూడా ఒకటి!

(రెండవ కూతురికి)

oooooooooooo